తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
08 ఫిబ్రవరి 2026
పేజీలు : 12
Follow :

# త్వరలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం

**రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ప్రారంభోత్సవ పనులు పరిశీలన**



నంగునూరు ఫిబ్రవరి 7 (జనం సాక్షి) ఈనెల చివరలో గాని వచ్చే నెల మొదటి వారంలో గాని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభించేందుకు ఫ్యాక్టరీని పరిశీలించామని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్రం ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి కలిసి శనివారం రోజు నంగునూరు మండలం నర్మెటాలో గల ఆయిల్ఫుడ్ ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని సందర్శించారు.

అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ చిన్నచిన్న పనులు క్లీనింగ్ తప్ప దాదాపు పనులు పూర్తయ్యాయని, నాలుగు మెగావాట్ల కెపాసిటీ గల ఆయిల్ ఫామ్ పిప్పి తో కూడిన వ్యర్థాలతో విద్యుత్ జనరేషన్ చేసే ప్లాంట్ కూడా పూర్తవుతుందన్నారు. పనులు మొత్తం పూర్తిగా గానే ఫ్యాక్టరీ ప్రారంభించడానికి ముఖ్యమంత్రి సమయం కోరుతా అన్నారు. ఫ్యాక్టరీలోనే మూడు రోజులపాటు రైతు మేళ నిర్వహించి ఆయిల్‌పామ్ పంటలకు సంబంధించిన స్టాళ్లను ఏర్పాటు చేసి వ్యవసాయ యాంత్రికరణ, అదునాతన వ్యవసాయ పద్ధతులపై ప్రదర్శన శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులచే రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 120 మెట్రిక్ టన్నుల వరకు గెలలను ప్రాసెస్ చేసే అవకాశం ఉన్న ఈ ఫ్యాక్టరీ ఉత్తర తెలంగాణ వరప్రదాయంగా మారుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పండిన ఆయిల్‌పామ్ పంటను ఇక్కడ ప్రాసెస్ చేసే కెపాసిటీ ఈ ఫ్యాక్టరీ కి ఉంది. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు తీసుకున్న మొదటి రోజే నర్మెట్ట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించిన సంతకం పెట్టిన ఒకటిన్నర సంవత్సరంలోనే ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి చేశాము అన్నారు. ఆరోజు ఆయిల్‌పామ్ గెల ఒక మెట్రిక్ టన్నుకు 12000 రూపాయలు మాత్రమే ఉండే ఇప్పుడు 24,456 రూపాయలుగా పెరిగింది. మన రాష్ట్రంలో నిర్ణయించే ఆయిల్ ఫామ్ గెలల ధరనే దక్షిణ భారత దేశంలో అమలవుతుంది. రాష్ట్రంలో మూడు, నాలుగు సంవత్సరాల నుండి ఆల్ఫా మొక్కలను పెట్టడం జరిగింది అవి కోతకు రాగానే ఫ్యాక్టరీ మిగతా2లో

# ఎన్నికల ప్రచారంలో మంత్రి రాజనర్సింహ



జోగిపేట ఫిబ్రవరి7 జనం సాక్షి అందోల్ మహిళల ఉపాధి కోసం కృషి చేస్తామని త్వరలోనే వారికోసం ఓ ప్రణాళిక రూపొందిస్తామని రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. అందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన జోగిపేటలోని 11 ,12 ,13 ,16,17,వార్డులలో ఎన్నికల ప్రచారం చేశారు. అనంతరం మాట్లాడుతూ ఆయా వార్డులలోని మహిళలు ఉపాధి కోరుతున్నారని వారికోసం అందోల్ ప్రాంతంలో ఉన్న 1141 సర్వేనెంబర్ 80 ఎకరాల భూమి కోర్టులో నడుస్తున్నందున అది క్లియర్ కాగానే వారి ఉపాధి కోసం ఓ కర్మాగారం ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే మహిళలు యువకులు జాబులపై ఆధారపడకుండా స్వయం శక్తిపై ఆధారపడాలన్నారు. దాని కోసం నన్ను ఏం అడిగినా సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఆయన వెంట జోగిపేట మార్కెట్ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి, మార్క్ ఫైట్ డైరెక్టర్ ఎస్ జగన్ మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, సురేందర్ గౌడ్, డాకూరి శివశంకర్, చిట్టి బాబు , రంగసురేష్ పట్లోళ్ల ప్రవీణ్, గూడెం మల్లయ్య ఆయా వార్డులలో కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికలు సజావుగా సాగాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు**

తూప్రాన్ ఫిబ్రవరి 7 (జనం సాక్షి): మున్సిపల్ ఎన్నికలు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు తూప్రాన్ మున్సిపల్ కార్యాలయం సందర్శించారు. ఎన్నికల ఏర్పాట్లపై మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు రావద్దు అని సజావుగా జరిగేటట్లు చూడాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించారు. ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు. మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో

# దుందుభి వాగు ధ్వంసం

రాజాపూర్, ఫిబ్రవరి 7(జనంసాక్షి) : మండల పరిధిలోని కుచ్చర్ కల్, చెన్నవెళ్ళి గ్రామ శివారులో గల దుందుభి వాగు లో ఫిల్టర్ ఇసుక మాఫియా అక్రమంగా మట్టిని తీసి కృత్రిమ ఇసుకను తయారుచేసి, టిప్పర్ల ద్వారా దొండ్లపల్లి నుండి రాఘవాపూర్, ఉడిత్యాల మీదుగా హైదరాబాద్ తరలిస్తున్నారనే సమాచారం రెవెన్యూ, పోలీస్ శాఖలకు సమాచారం ఉన్నా నిత్యం అక్రమ ఇసుక రావాణా జరుగుతుందని, ఇది దాదాపు పది సంవత్సరాలు గా కొనసాగుతూనే ఉందని పలు గ్రామాల రైతులు అంటున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం కుచ్చర్ కల్, చెన్నవెళ్ళి శివారులో మైనింగ్ టాస్క్ ఫోర్స్ అధికారులు ఒక పెద్ద ఇసుక మట్టి కుప్పను సీజ్ చేసినట్లు తెలిపారు. ఆ ఇసుకమట్టి కుప్పగా(గుట్టలా) డంప్ చేసిన వ్యక్తికి లక్షల్లో జరిమానా విధించి, ఆ ఇసుకమట్టిని పూర్తిగా



చెన్నవెళ్ళి శివారులో మాయామైపోతున్న మట్టి కుప్ప

అక్కడినుండి తొలగించాలని,లేదా చదును చేయాలని స్థానిక తహశీల్దార్ కు చెప్పినట్లు ఆ సమయంలో వార్తలు వచ్చాయి. కాని ఆ మట్టి కుప్పను డంప్ చేసిన వ్యక్తి యాదేచ్ఛగా అక్రమ ఇసుక తయారు చేసి రెండు సంవత్సరాలుగా హైదరాబాద్ తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు అంటున్నారు. రెండు సంవత్సరాలుగా మట్టిని ఆ కుప్పనుండి తీస్తున్నా ఇంకా సగభాగం ఉన్నదంటే దానిని మట్టి కుప్ప కంటే గుట్ట అంటేనే సరైనదని అనుకోవచ్చు. మైనింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు ఆరోజే మట్టి కుప్పను డంప్ చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకొని ఉంటే చుట్టు పక్కల రైతుల పొలాలు ధ్వంసం అయ్యేవి కావని చుట్టు ప్రక్కల రైతులు అంటున్నారు. ఇప్పటికైనా చెన్నవెళ్ళి శివారులో గల ఈ ఫిల్టర్ ఇసుక తయారీ కేంద్రాలను ధ్వంసం చేసి పంటపొలాలను కాపాడాలని దుందుభి వాగుకు ఆనుకుని ఉన్న పట్టాదారులైన రైతులు అధికారులను కోరుతున్నారు.



## 11న పబ్లిక్ హాలిడే

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య**

సంగారెడ్డి, ఫిబ్రవరి 07 (జనం సాక్షి) రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు -- 2026 సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు, జిల్లాలో ఎన్నికలు నిర్వహించనున్న మున్సిపాలిటీల పరిధిలో ఫిబ్రవరి 11 (బుధవారం) నాడు ప్రభుత్వ సెలవుగా ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11న ఎన్నికలు జరగనున్న సంగారెడ్డి, సదాశివపేట, కోహిర్, జహీరాబాద్, నారాయణఖేడ్, జిన్నారం, ఆందోల్--జోగిపేట, మిగతా4లో

## గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడుగా అమరవాది మనోజ్ కుమార్,జనరల్ సెక్రెటరీగా జి.రమేష్**

బిజినపల్లి, ఫిబ్రవరి7(జనంసాక్షి):
బిజినపల్లి మండలం పాలెంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల(అటానమస్)లో గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడు అమరవాది మనోజ్ కుమార్ తెలిపారు. అధ్యక్షులుగా అమరవాది మనోజ్ కుమార్, జనరల్ సెక్రెటరీగా జి.రమేష్, ఉపాధ్యక్షులుగా ప్రవళిత, ట్రెజరర్‌గా రాములుతో పాటు ఐదుగురు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శులు మనోజ్ కుమార్, రమేష్ లు మాట్లాడుతూ మాట్లాడుతూ గెస్ట్ లెక్చరర్ లకు అవర్ బేస్డ్ విధానం తొలగించి కన్సల్డేట్ పే ఇచ్చే విధంగా ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావ దానికి తమ వంతుగా కృషి చేస్తామని, గెస్ట్ అధ్యాపకులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే విధంగా పోరాడుతామని తెలియజేశారు.





## వాహనాలకు అన్ని పత్రాలు తప్పనిసరి

ఉప్పునుంతల ఎస్సై వెంకట్ రెడ్డి



ఉప్పునుంతల జనంసాక్షి : ప్రభుత్వ పనులకు, ఇందిరమ్మ ఇళ్లకు రెవెన్యూ శాఖ ద్వారా ఇసుక పర్మిషన్ పొందిన ట్రాక్టర్ల ఓనర్లు, డ్రైవర్లు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఉప్పునుంతల ఎస్సై వెంకట్ రెడ్డి ఆదేశించారు. శనివారం పర్మిషన్స్ పొంది మొల్గర దుందుభి వాగు ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను ఆయన తనిఖీ చేశారు. అదేవిధంగా రేడియం స్టిక్కర్లు, వాహన పత్రాలు, పర్మిషన్ పేపర్లు, లైసెన్స్, ఆర్సి, ఇన్సూరెన్స్ డాక్యుమెంట్లతో పాటు ఓవర్ స్పీడ్, మైనర్ డ్రైవింగ్ చేసినట్లయితే ఈ -చాలన్ విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.

## ఆది బసవేశ్వర స్వామి ఆలయానికి విరాళాలు ప్రకటించిన దాతలు

శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 7 జనం సాక్షి
శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది బసవేశ్వర స్వామి దేవాలయానికి దాతలు విరాళాలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ సర్పంచ్ ముంత మద్దిలేటి యాదవ్, ?6000/, కుమ్మరి గోవిందు? 5001/,ఆటో స్వామి ?3116/, కాల రాఘవేందర్ కాల శివ? 2016 /,అది బసవేశ్వర కమిటీ ఆలయానికి విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా గుడి చైర్మన్ ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున బ్రమరాంబ దేవి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారికి వారి కుటుంబం పై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అన్నారు.



## ఆదరించండి... అభివృద్ధి చేస్తా

**8వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి సి హెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్**

సదాశివపేట ఫిబ్రవరి 7 (జనం సాక్షి) ఆదరించి అధిక మెజార్టీతో గెలిపించండి.. వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని కాంగ్రెస్ అభ్యర్థి సి హెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పట్టణంలోని 8వ వార్డులో విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, గడప గడపకు వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ, తనకు ఒకసారి సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. తమ అమూల్యమైన ఓటును చెయ్యి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డు అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని, వార్డులో మంచినీటి సౌకర్యం, సీసీ రోడ్డు లు, సిసి డ్రైన్ లు,వీధి దీపాల ఏర్పాటు, వంటి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ల సహకారంతో అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందేలా చూస్తానని, ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోవూరి సత్యనారాయణ గౌడ్, నాయకులు,మహిళలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.





## న్యాల్ కల్‌కు 30 పడకల ఆసుపత్రి

**పోలీస్ స్టేషన్ ఏర్పాటు కోసం సీఎం దృష్టికి**

**న్యాల్ కల్‌లో త్వరలో 108 వాహన సౌకర్యం**

**జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కార్**

న్యాల్ కల్, ఫిబ్రవరి 07, (జనం సాక్షి) : న్యాల్ కల్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పదోన్నతి కల్పిస్తూ, ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు త్వరలోనే న్యాల్‌కల్‌లో 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయనున్నట్లు, సీఎం దృష్టికి తీసుకువెళ్లి న్యాల్ కల్‌లో ప్రత్యేకంగా పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు చర్చించనున్నట్లు, అతి త్వరలోనే స్థానిక ఆరోగ్య కేంద్రంలో 108 వాహనాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారికి జహీరాబాద్ ఎంపీ ఆదేశించారు. న్యాల్ కల్ లోని ఆర్టీసీ బస్టాండ్ పునర్నిర్మాణానికి ఈ పాటికే రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్‌తో చర్చించినట్లు, అతి త్వరలోనే నిధులు మంజూరు అవ్వనున్నట్లు ఎంపీ స్పష్టం చేశారు. శుక్రవారం న్యాల్ కల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీఐఈ ఇండియా సంస్థ పూనే, సిఎస్ఎం నిధులు రూ:16 లక్షలతో చేపట్టిన పలు పనులను ప్రారంభించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంతరావు, మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, సంస్థ ప్రతినిధులతో కలిసి స్వచ్ఛంద సంస్థల నిధులతో నిర్మించిన సమావేశ మందిరం, మరుగుదొడ్లు, కుళాయిలు, ఏర్పాటు చేసిన తదితర పనులను ప్రారంభించారు. స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కనున్నాయని స్పష్టం చేశారు. అనంతరం ఆసుపత్రిలో గర్భిణీలకు మెరుగైన సేవలందించిన ఏఎన్ఎంలకు సత్కరించి అభినందించారు. 108 వాహనం, 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని గ్రామానికి చెందిన పలువురు యువకులు ఎంపీ, జిల్లా వైద్యాధికారికి ప్రతి పత్రాన్ని అందజేశారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో ప్రత్యేకంగా పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేయాలని స్థానిక బారాస నాయకుడు ప్రవీణ్ కుమార్ ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో జహీరాబాద్ డివిజన్ డిప్యూటీ వైద్యాధికారి లక్ష్మీ శైలజ, స్థానిక వైద్యాధికారి డాక్టర్ జైన్ అమృత్ రాజ్, అధికార పార్టీ శ్రేణులు శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సిద్ధి లింగయ్య స్వామి, బీఆర్ఎస్ నాయకుడు ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఆదరించండి... అభివృద్ధి చేస్తా

**23వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి ముగుటి ప్రియాంక తులసి**



సదాశివపేట ఫిబ్రవరి 7 (జనం సాక్షి) ఆదరించి అధిక మెజార్టీతో గెలిపించండి.. వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని బిఆర్ఎస్ అభ్యర్థి ముగుటి ప్రియాంక తులసి అన్నారు. శనివారం పట్టణంలోని 23వ వార్డులో వార్డు మాజీ కౌన్సిలర్ ఇంద్ర మోహన్ గౌడ్, అభ్యర్థితో కలిసి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, గడప గడపకు వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ, తనకు ఒకసారి సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. తమ అమూల్యమైన ఓటును బ్యాట్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్,వార్డు మాజీ కౌన్సిలర్ ఇంద్ర మోహన్ గౌడ్ ల సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డు అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని, వార్డులో మంచినీటి సౌకర్యం, సీసీ రోడ్డు లు, సిసి డ్రైన్ లు,వీధి దీపాల ఏర్పాటు, వంటి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అర్జున్ గౌడ్, చిక్కుల మల్లేశం, మహిళలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# త్వరలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం



అందుబాటులో ఉండాలని వేగంగా నిర్మించడం జరిగింది. ముఖ్యమంత్రి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభించడంతోపాటు ఆయిల్ రిఫైనరీ యూనిట్ నిర్మించడానికి శంకుస్థాపన చేయడం జరుగుతుంది.దేశంలో ప్రస్తుతం 12 లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు అవుతుంది. ఇంకా దేశంలో 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంట సాగు చేయవలసిన అవసరం ఉంది.
సిద్దిపేట జిల్లాలో 14 నుండి 15 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు అవుతుందన్నారు. లక్ష కోట్ల రూపాయల విలువైన ఆయిల్ ను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటునామన్నారు. రైతులకు ఎలాంటి నష్టం కలగజేయని ఆయిల్ ఫామ్ పంటను పండించేందుకు ముందుకు రావాలి. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ డైరెక్టర్ మరియు ఆయిల్ ఫెడ్ ఎండి యాస్మిన్ భాష, ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్,జిల్లాఉద్యానవన అధికారి సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, ఆయిల్ ఫెడ్ అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే మున్సిపాలిటీ అభివృద్ధి

ఎమ్మెల్యే సునీత రెడ్డి

**నర్సాపూర్ :** బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే నర్సాపూర్ మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. శనివారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 8 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సత్యం గౌడ్, 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సునీత బాల్ రెడ్డిలను గెలిపించాలని ఎమ్మెల్యే సునీత రెడ్డి ఆయా వార్డుల్లో ముమ్మరంగా పర్యటించి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందని అన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు నర్సాపూర్ అభివృద్ధి కోసం ఏమి చేయలేదని ఆ పార్టీలకు ఓటు వెయ్యొద్దని ఎమ్మెల్యే సునీత రెడ్డి ప్రజలకు వివరించారు. బిఆర్ఎస్ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిస్తే నర్సాపూర్ అభివృద్ధికి తనవంత సహకారం అందిస్తానన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి సర్పంచులు మధుకర్ రెడ్డి కర్ణాకర్ బిక్షపతి రవి ఉన్నారు.





## బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి

**- మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు**

తూప్రాన్ ఫిబ్రవరి 7 (జనం సాక్షి): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలో తూప్రాన్ ను మున్సిపాలిటీ చేసి రూ.250 కోట్ల అభివృద్ధి పనులు చేశామని అభివృద్ధి పనులు చేసిన పార్టీ బిఆర్ఎస్ అని ఆధిపత్యం చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆధిపత్యం కావాలా అభివృద్ధి కావాలని నిర్ణయించుకోవాలని రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తూప్రాన్‌లో రోడ్ షో నిర్వహించి బస్టాండ్ వద్ద జరిగిన సమా వేశంలో మాట్లాడారు. తూప్రాన్ మున్సిపాలిటీ చేసి 250 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 26 నెలల అయినప్పటికీ 2000 పెన్షన్ 4000 ఇవ్వలేదని ఆర్టీసీ బస్సులలో భార్యలకు ఉచిత ప్రయాణం భర్తలకు రెట్టింపు చార్జీ పేరుతో వసూలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో భూముల ధరలు పాతాళానికి బంగారం ధర ఆకాశానికి పోయిందని అన్నారు. భూములను కొనేవారు కరువయ్యారని కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఇది అని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వృద్ధాప్య పెన్షన్ 4000 రూపాయలు ఇవ్వలేదని కళ్యాణ లక్ష్మి వారికి తులం బంగారం ఇవ్వలేదని మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు నేలకు 2500 ఇవ్వలేదని విమర్శించారు. తూప్రాన్ కు తాగునీటి సౌకర్యం కల్పించామని అన్నారు. సమస్యలు లేని తూప్రాన్ గా తీర్చిదిద్దామని బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. రైతుబంధు ఐదు సార్లు ఇవ్వాల్సి ఉండగా రెండుసార్లు మాత్రం ఇచ్చారు, ఇంకా 3 విడతలు ఇవ్వలేదని ఎగ్గొట్టారన్నారు. ఫిబ్రవరి నెల వచ్చిన రైతుబంధు ఊసే లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి హయంలో రంజాన్ తోఫా పోయిందని అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు పోయాయని అన్నారు పోలీస్ అధికారులు తమ కార్యకర్తలను బెదిరిస్తున్నారని సమాచారం ఉందని పోలీసు అధికారులు న్యాయపరంగా చట్టపరంగా పనిచేయాలని కార్యకర్తలను వేధిస్తే తమ ప్రభుత్వం వచ్చాక వారి సంగతి చూస్తామన్నారు. ఒకటవ అభ్యర్థి బొంది రజిని రాఘవేంద్ర గౌడ్ రెండోవాడు అభ్యర్థి అనిల్ రెడ్డి మూడో వార్డు అభ్యర్థి సత్య లింగం నాలుగవ అభ్యర్థి రాథోడ్ జైపాల్ ఐదవ వార్డుప్రియాంక జగపతి ఆరో వార్డు అభ్యర్థి కొక్కొండ సమతా కాశిరెడ్డి ఏడవ వార్డు మన్నె నాగరాజు ఎనిమిదో వార్డు బొడ్డురాధా శ్రీనివాస్ 9వ వార్డు ఐలేష్ యాదవ్ పదో వాడు లక్ష్మి మల్లేష్ 11 వ వార్డు సుదర్శన్ 12 వార్డు అరుణ వెంకట్ గౌడ్ 13వ వార్డు చెలిమెల రాములు 14వ వార్డు రజిని ధనరాజు 15వ వార్డు మన్నెమ్మ అంజా గౌడ్ 16 వార్డు బుక్క స్రవంతి విజయ్ లను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అభ్యర్థులను గెలిపించండి మీకు అండగా నేను ఉంటా అని అన్నారు వచ్చే రెండేళ్లలో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అభ్యర్థులు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి గజ్వేల్ ఇంచార్జి ప్రతాపరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు బాబుల్ రెడ్డి కల్లూరు హరికృష్ణ పట్టణ ఇంచార్జి సతీష్ చారి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.






## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోండి

**సంగారెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధి చేసే బాధ్యత నాది**
**సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి వార్డుల అభివృద్ధి కోసం రూ.300 కోట్ల నిధులు తెస్తా**
**ఇండ్ల స్థలం లేనివారికి 80 గజాల స్థలాన్ని ఇస్తా**
**సంగారెడ్డి 38 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులను కల్పించాలి**
**టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**
**టిజి ఐఐసీ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**
**38 వార్డుల ప్రజలతో ముఖాముఖి**

సంగారెడ్డి టౌన్ ఫిబ్రవరి 07 (జనం సాక్షి) సంగారెడ్డి మున్సిపాలిటీలోని 38 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోండి.. సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి వార్డుకు రూ. 8 కోట్ల చొప్పున రూ. 300 కోట్లతో సంగారెడ్డి పట్టణాన్ని అభివృద్ధి చేస్తా చేస్తానని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐ ఐసి కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. శనివారం సంగారెడ్డి పట్టణంలోని గంజి మైదానంలో సంగారెడ్డి 38 మున్సిపాలిటీ వార్డుల ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా సంగారెడ్డి పట్టణంలోని 38 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులు కృషి పట్టుదలతో పనిచేసి గెలవాలని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యత వార్డు ప్రజలు తీసుకొని వార్డులను అభివృద్ధి చేసుకునే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అభివృద్ధి కోసం నిధులు తెస్తానని ఆయన హామీ ఇచ్చారు. గతంలో ఇల్లు లేని పేదవారికి ఇళ్ల స్థలాలు ఇచ్చానని అన్నారు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఇళ్ల స్థలాలు లేని వారికి 80 గజాల ఇళ్ల స్థలాన్ని ఇప్పిస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు ఫ్రీ బస్సు ప్రయాణం, సన్న బియ్యం, ఇందిరమ్మడులు ఉచిత విద్యుత్తు సంక్షేమ పథకాలను అందించమని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పథకాలను చూసి ఓర్వలేక ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని అన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో 38 వార్డుల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండన్నారు. ఒక్కో వార్డుకు 8 కోట్ల రూపాయలు మంజూరు చేయిస్తా జగ్గారెడ్డి మాటంటే మాటే అన్నారు. ఈ కార్యక్రమంలో తోపాజి అనంత కిషన్, భరత్ సాయి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.








## అభివృద్ధి కోసం బిజెపిని గెలిపించండి

**14వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి హేమలత దేవేందర్ యాదవ్**

జనం సాక్షి నర్సాపూర్ : నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం బిజెపి అభ్యర్థి 14వ హేమలత దేవేందర్ యాదవ్‌ను గెలిపించాలని ఇంటింట ప్రచార కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఈ సందర్భంగా 14వ వార్డు కౌన్సిలర్ బిజెపి అభ్యర్థి హేమలత దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు బిజెపి అభ్యర్థి అయిన తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమణారావు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగ బోనాల పండుగ ఏర్పాట్లు

**సర్పంచ్ యెల్లయగారి రాజేందర్ రెడ్డి**



చిలప్ చేడ్,07ఫిబ్రవరి జనంసాక్షి : మండల పరిధిలోని శీలంపల్లి గ్రామంలో శ్రీరేణుక ఎల్లమ్మ బోనాల పండగకు ఏర్పాట్లను గ్రామ సర్పంచ్ యెల్లయగారి రాజేందర్ రెడ్డి స్వయన తనసొంతంగా రూ.25వేల రూపాయల సొంత నిధులతో బోనాల ఏర్పాట్లు చేయించిన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరూ కలిసికట్టుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి మొదటి ఆదివారం గ్రామంలోని శ్రీరేణుక ఎల్లమ్మ అమ్మవారికి గ్రామస్తులందరూ కలిసి బోనాలు తీయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. దానిలో భాగంగానే ఈ సంవత్సరం కూడా బోనాల పండగకు నూతన పాలకవర్గం సర్పంచ్ రాజేందర్ రెడ్డి సొంత నిధులతో ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశామని తెలిపారు.

## ఆశీర్వదిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తా..

**బిఆర్ఎస్ అభ్యర్థి చీల మానస**

సదాశివపేట ఫిబ్రవరి 7(జనం సాక్షి) వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ 12వ వార్డు అభ్యర్థి చీల మానస అన్నారు. శనివారం పట్టణంలో 12వ వార్డులో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సతీమణి చింతా అరుణ, అభ్యర్థితో కలిసి గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా అభ్యర్థి చీల మానస మాట్లాడుతూ వార్డు ప్రజలు తనని ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు అభివృద్ధితో పాటు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి తనవంతు నిస్వార్థ సేవలు అందిస్తానని అన్నారు. గతంలో వార్డు ప్రజలు తన తండ్రి చీల మల్లన్న కి ఆశీర్వదించి గెలిపిస్తే వార్డును ఎంతో అభివృద్ధి చేశారని, 20 ఏండ్లుగా తమ కుటుంబం ప్రజాసేవలో ఉంటూ, ప్రజలకు సేవ చేస్తున్నామని అన్నారు. విద్యావంతురాలైన, డాక్టర్ అయిన తనకు ఒకసారి అవకాశం కల్పిస్తే వార్డు ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సేవలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జి , ఎంకేపల్లి మాజీ సర్పంచ్ రాములు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు యదా గౌడ్, మక్సూద్ ,నాయకులు, మహిళలు , కార్యకర్తలు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా సుదర్శన హోమం



శివ్వంపేట ఫిబ్రవరి 7 జనంసాక్షి : శివ్వంపేట మండలం సికింద్లాపూర్ గ్రామ శివారులోని దట్టమైన అటవీ ప్రాంతంలో స్వయంభూ వెలసిన శ్రీ లక్ష్మి నృసింహా స్వామి వారి దేవాలయంలో మాఘమాసం చిత్త నక్షత్రాన్ని పురస్కరించుకొని ప్రతిమాసం నిర్వహించే శ్రీ సుదర్శన లక్ష్మీనృసింహా స్వామి హోమం శనివారం భక్తుల సమక్షంలో ప్రముఖ వేద పండితులు వైభవంగా నిర్వహించారు. ఈ సుదర్శన యాగానికి వివిధ ప్రాంతాల నుంచే కాకుండా హైదరాబాద్ నుంచి కూడా భక్తులు పెద్దసంఖ్యలో హాజరై దేవాలయంలో స్వామివారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. యాగ్నికులు సముద్రాల నరసింహచార్యుల ఆధ్వర్యంలో ఈ సుదర్శన యాగాన్ని అత్యంత నియమ నిష్ఠలతో అంగరంగ వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శశిధర్, ఆలయ ప్రధాన అర్చకులు ధనుంజయ శర్మ, పూజారి విద్యాకర్ చారి, జూనియర్ సహాయకులు నరసింహ రెడ్డి లతో పాటు జంట నగరాలతో పాటు వివిధ ప్రాంతాల తరలివచ్చిన వచ్చిన భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## 11న పబ్లిక్ హాలిడే

ఇస్నాపూర్, ఇంద్రేశం, గడ్డపోతారం, గుమ్మడిదల మున్సిపాలిటీల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ--ప్రైవేటు సంస్థలు, వ్యాపార సంస్థలకు పబ్లిక్ హాలిడే వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల పోలింగ్ నిర్వహణకు వినియోగించే అన్ని ప్రభుత్వ భవనాలు, విద్యా సంస్థలకు ఫిబ్రవరి 10 (మంగళవారం) నాడు కూడా సెలవు ప్రకటించినట్లు తెలిపారు. అదేవిధంగా, ఓట్ల లెక్కింపు కోసం వినియోగించే ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల భవనాలకు లెక్కింపుకు ముందు రోజు అయిన ఫిబ్రవరి 12 (గురువారం) మరియు లెక్కింపు రోజు ఫిబ్రవరి 13 (శుక్రవారం) రెండు రోజుల పాటు లోకల్ హాలిడే వర్తిస్తుందని పేర్కొన్నారు.
ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోరారు.

## కారు గుర్తుకు ఓటెయ్యండి అభివృద్ధికి పట్టం కట్టండి

**7వ వార్డు బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి సి జుబేర్ పాషా**

మక్తల్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి )
మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి వార్డు అభివృద్ధికి పట్టం కట్టాలని మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి సి జుబేర్ పాషా ఓటర్లను కోరారు. శనివారం ముమ్మరంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ఓటర్లను కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. తన అభ్యర్థి అభ్యర్థిత్వాన్ని బలపరిస్తే వార్డును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈనెల 11న జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నవీద్ పాషను భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా సి జుబేర్ పాషా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి మద్దతుదారులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుక నరేష్‌ను గెలిపించండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి మందపవన్**

చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 07 : ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుక కామ్రేడ్ రామగల్ల నరేష్ ను కౌన్సిలర్ గా గెలిపించాలని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. 11వ వార్డు అభ్యర్థి నరేష్ గెలుపుకై శనివారం సిపిఐ కార్యకర్తలతో కలిసి ఇంటింటా తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి సంఘం నాయకుడిగా ఉన్నత చదువులు చదివిన విద్యావేత్తగా మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ పార్టీ తరఫున పోటీ చేస్తున్నాడని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే ప్రశ్నించే గొంతుకను గెలిపిస్తే కాలనీలో నెలకొన్న అనేక సమస్యలపై ప్రజా సమస్యల పట్ల పూర్తిగా అవగాహన ఉన్న వ్యక్తిగా ముందుకొస్తున్నాడని అన్నారు. నిరంతరం పట్టణంలో నెలకొన్న సమస్యలపై ప్రజల పక్షాన నిలబడి పోరాడే పార్టీ సిపిఐ అని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా



ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందే బీరయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్, జేరిపోతుల జనార్ధన్, వేల్పుల ప్రసన్నకుమార్, నంగి కనకయ్య, సుంకోజు రజిత, నంగి సత్తయ్య, ముస్త్యాల కనకబాబు, ప్రజానాట్యమండలి కళాకారులు కాళ్ల శ్రీనివాస్, బిచ్చాల నర్సింహులు, సాదుల రంజిత్, దానయ్య, అశ్విని, కనకవ్వ, భవాని పాల్గొన్నారు.

## తిమ్మాయిపల్లి అంగన్వాడిలో సామూహిక అక్షరాభ్యాసం

నంగునూరు, ఫిబ్రవరి7 (జనం సాక్షి)
నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో శనివారం రోజు సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ చేర్యాల రాజు పాల్గొని మాట్లాడుతూ పిల్లలకు పోషక పోషకాహారం లోపం రాకున్నా నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అంగన్వాడి సెంటర్ కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ అనిత, అంగన్వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి, భాగ్య , ఏఎన్ఎం



చెప్యాలా భాగ్యలక్ష్మి, వార్డు సభ్యులు నీల అన్నపూర్ణ - కనకయ్య, ఆశ లత, స్త్రీలు, బాలింతలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో మహిళా శక్తి భవనంకు భూమి పూజ



చిలప్ చేడ్,07ఫిబ్రవరి జనంసాక్షి :
మండల పరిధిలోని జగ్గంపేట గ్రామంలో మహిళా భవనం నిర్మాణానికి స్థానిక సర్పంచ్ జానమొల్ల స్రవంతి రాందాస్ గౌడ్ భూమిపూజ చేశారు. సర్పంచ్ స్రవంతి మాట్లాడుతూ భవన నిర్మాణానికి ఎంజిఎన్ఆర్జిఎస్ నిధుల నుండి 10 లక్షలు మంజూరు అయిందని భవన నిర్మాణం పూర్తయితే ప్రతి నెల గ్రామంలో వున్న ఎస్ హెచ్ జి గ్రూప్సభ్యులకు మహిళా సంఘాల సభ్యుల లావాదేవీలు నిర్వహించుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. ఈ కార్యక్రమం లో వెలుగు గ్రామ సమైఖ్య సంఘము అధ్యక్షురాలు కోడిపిగంటి మమత,ఎర్రోళ్ల లక్ష్మి, మండల బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ సికింద్రాపురం పోచయ్య, ఉపసర్పంచ్ బండల్ల లింగమయ్య, వార్డ్ సభ్యులు,మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,వివోఎ మంగమ్మ,ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పౌష్టికాహారం

**- సిద్ధాశ్రమం నిర్వాహకులు సరళా మాత**




నంగునూరు, ఫిబ్రవరి 7( జనం సాక్షి) ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు పౌష్టికాహారాన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్ధుంపూర్ లోని సిద్ధాశ్రమం నిర్వాహకులు సరళామాత పేర్కొన్నారు. సోమవారం సిద్ధాశ్రమం అధ్యక్షుడు బండారు ప్రసాదరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సరళామాత మాట్లాడుతూ సిద్ధా శ్రమంతో పాటు, వెల్కటూరులోని గోకుల్ ఆశ్రమం ఆధ్వర్యంలో ఇప్పటికే వెల్కటూరు లోని మండల పరిషత్ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, బక్రిచప్యాల మండల పరిషత్ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ముండ్రాయిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మగ్ధుంపూర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు వారంలో ఒకరోజు పౌష్టికాహారాన్ని గత రెండేళ్లుగా క్రమం తప్పకుండా అందిస్తున్నట్లు తెలిపారు. ఆశ్రమ వ్యవస్థాపకులు మధుసూదనార్యుల ప్రథమ జయంతి సందర్భంగా నంగునూరు మండలంలోని జేపీ తాండ, అప్పలాయ చెరువు, సిద్ధన్నపేట, రాంపూర్ ప్రాథమిక పాఠశాలలకు ఈ పౌష్టికాహారం పథకాన్ని విస్తరించినట్లు తెలిపారు. తమ ఆశ్రమం ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మగ్ధుంపూర్ సర్పంచి పాకాల శ్రీనివాస్, మాజీ సర్పంచులు అచ్చిన మల్లయ్య, కడారి ప్రభాకరరెడ్డి, బిజెపి నాయకులు వాసరి యాదమల్లు, మంత్రి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

**కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సరళ ఆంజనేయులు గౌడ్.**

జనం సాక్షి నర్సాపూర్ : మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణ 14వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దుర్గప్పగారి సరళ ఆంజనేయులు గౌడ్ గడపగడప ప్రచారం నిర్వహించారు. ఈ వార్డు అభ్యర్థికి మద్దతుగా వెల్దుర్తి మండల మాజీ ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి ప్రచారం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. 14వ వార్డును అభివృద్ధి పథంలో నడపడం జరుగుతుందని, అందుకు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి మద్దతు తెలిపాలని తెలియజేశారు. లక్ష్మణ్ పాల్గొన్నారు.

# పాదయాత్రతో ప్రచారాన్ని పరుగులు పెట్టిస్తున్న నిరంజనుడు



**నిరంజనుడికి జననీరాజనంతో కార్యకర్తల్లో ఉత్సాహం**

**అభ్యర్థులకు గెలుపుపై విశ్వాసం పెరిగిన జోష్**

**నిరంజనుడి పాదయాత్రతో గులాభిమయమైన వార్డులు**





వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 7 జనంసాక్షి
మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పట్టుదల, కఠోరశ్రమ,చిత్తశుద్ధితో చేస్తున్న పాదయాత్ర తో కార్యకర్తలలో ఆత్మస్థైర్యం,ఉత్సాహం,అభ్యర్థులలో గెలుపుపై విశ్వాసం పెంచాయి.బి.ఆర్.ఎస్ పార్టీ 33,14,15,16వార్డుల అభ్యర్థులు ఉంగ్లం.అలేఖ్య,పవిత్ర,సుజాత,అయేషా తరపున నిరంజన్ రెడ్డి విస్తృతంగా పర్యటించి ఇంటింటి ప్రచారం లో ప్రజల నుండి అనూహ్య స్పందన,అపూర్వ స్వాగతం లభించింది. ప్రజలు నిరంజన్ రెడ్డికి ఎదురేగి తమ వార్డులలో మీ హయంలోనే అభివృద్ధి జరిగిందని, కె.సి.ఆర్ పాలనలోనే సంక్షేమ పథకాలు అందాయి అని తప్పక కారు గుర్తుకు ఓటు వేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఎంతో కష్టపడి జిల్లాను సాధించి తెస్తే, జిల్లా రద్దు చేస్తాం అంటున్నారు ఇది న్యాయంగా ఉందా అని ప్రజలను ప్రశ్నించారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల, తమ తీవ్ర అసహనం,అసంతృప్తి వ్యక్తం చేస్తూ మమల్ని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పి బి.ఆర్.ఎస్ పార్టీకి అండగా ఉంటామని అన్నారు. అశోక్ తెలిపారు. నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్,బి.లక్ష్మయ్య, రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, భాను ప్రకాష్ రావు, గంధం.బాలపీరు, వేణుగోపాల్,గులాం ఖాదర్ ఖాన్,బొబ్బిలి ప్రేమ్ కుమార్, హేమంత్ ముదిరాజ్, సయ్యద్.జమీల్, జోహెబ్ హుస్సేన్, చిట్యాల.రాము, గాలి గల్ల క్రాంతి కుమార్, సుధాకర్, నాగన్న, కర్ణాకర్, రాములు, తదితరులు ఉన్నారు.

## దీవించి గెలిపిస్తే... సేవకురాలుగా పనిచేస్తా



**– పట్లూరి రోజా నాగరాజ్ గౌడ్**

సదాశివపేట ఫిబ్రవరి 7(జనం సాక్షి)
రానున్న మున్సిపల్ ఎన్నికల్లో వార్డు ప్రజలు తనను దీవించి గెలిపిస్తే 5 సంవత్సరాల పాటు వార్డు ప్రజలకు ఒక సేవకురాలుగా పనిచేస్తానని 19వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పట్లూరి రోజా నాగరాజ్ గౌడ్ అన్నారు. శనివారం విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లకు చెయ్యి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గత ఐదేళ్లలో కౌన్సిలర్ గా తన భర్త కోటి 50 లక్షల రూపాయలతో వార్డులో అభివృద్ధి పనులు చేశాడని, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందించారని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని తెలిపారు. వ్యక్తి గుణాన్ని చూసి ఓటు వేస్తే మరో ఐదేళ్లు సేవకురాలుగా పనిచేస్తానని తెలిపారు. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ల సహకారంతో వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానని కోరారు. ముఖ్యంగా వార్డులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ,మహిళలు ,పాల్గొన్నారు.

## 11వ వార్డు అభ్యర్థి ఇంటింటి ప్రచారం



జనం సాక్షి ఫిబ్రవరి 7 నర్సాపూర్
జనసేన పార్టీ బలపరిచిన అభ్యర్థి శాఖమూరి కృష్ణవేణి యాదగిరి. 11వ వార్డు అభ్యర్థిగా జనసేన పార్టీ నుండి శాఖమూరి కృష్ణవేణి యాదగిరి. నర్సాపూర్ పట్టణంలో 11వ వార్డు కౌన్సిలర్‌గా శాఖమూరి శ్రావణి యాదగిరి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు మన మున్సిపాలిటీలో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాననీ వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రమేషా రాజు లావణ్య పావని పల్లవి సురేఖ సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యంతో పాటు మౌలిక సౌకర్యాలకు ప్రాధాన్యం..

**22వ వార్డు అభివృద్ధి ప్రణాళిక విడుదల**

**నిరుపేదలకు ఉచిత పుస్తకాలు, మందులు, మెడికల్ క్యాంపులు**

**ఆడపిల్ల పుట్టిన రూ 11,000.. కట్నంగా రూ,25 వేల సహాయం**



సదాశివపేట ఫిబ్రవరి 7(జనం సాక్షి)
22వ కౌన్సిలర్ అభ్యర్థి గారెల గౌరీదేవి తుల్జారం విద్య, వైద్యంతో మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. శనివారం వార్డు అభివృద్ధి ప్రణాళికను విడుదల చేశారు. వార్డు ప్రజలు తనకు అవకాశం కల్పించి సేవ చేసే భాగ్యం కల్పిస్తే వార్డులో విద్య, వైద్యం అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని గారెల గౌరీదేవి తుల్జారం హామీ ఇచ్చారు. నిరుపేదలకు సంవత్సరానికి ఉచిత పుస్తకాలు, నోట్ బుక్కులు, నెలవారి మందులు అందిస్తానని, మూడు నెలలకు ఒకసారి మెడికల్ క్యాంపులు నిర్వహించి నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తానన్నారు. వార్డులోని నిరుపేద కుటుంబాల్లో ఆడపిల్ల పుట్టిన కుటుంబానికి రూ,11,000 తోపాటు జిటిఆర్ కిట్ అందజేస్తామని, నిరుపేద ఆడపిల్ల పెండ్లికి కట్నంగా రూ,25 వేలు అందజేస్తామన్నారు. అదేవిధంగా ఆర్ఓ వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేసి 20 లీటర్ల క్యాన్ ను రూ, 5 రూపాయలకే అందిస్తామని తెలిపారు. వార్డు ప్రజలు ఆదరించి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని విన్నపించారు.



## మరోసారి గెలిపిస్తే..10వ వార్డు మరింత అభివృద్ధి చేస్తా..

**బిఆర్ఎస్ అభ్యర్థి సాతాని శ్రీశైలం**

సదాశివపేట ఫిబ్రవరి 7(జనం సాక్షి)
ప్రజలు మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే పదో వార్డును మరింత సుందరంగా అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ 10వ వార్డు అభ్యర్థి సాతాని శ్రీశైలం అన్నారు. శనివారం విస్తృత ప్రచారంలో భాగంగా వార్డులో గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుల మోసపూరిత మాటలను నమ్మి మోసపోవద్దని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. వార్డు ప్రజలు తనకు మరోసారి అవకాశం కల్పిస్తే స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సహకారంతో వార్డును మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## పులిమామిడి మమత గెలుపు కొరకు కష్టపడుతున్న రాజన్న మిత్రులు



**సదాశివపేట :** పట్టణంలోని 12వ వార్డు నుండి పోటీ చేస్తున్న పులిమామిడి మమత రాజు దంపతుల గెలుపుకొరకు కృషి చేస్తున్న రాజన్న మిత్రబృందం ఖర్చర్ల హరీష్ కుమార్, సుభాష్, పోల ప్రభు.ఇట్టి సందర్భంగా ఖర్చర్ల హరీష్ కుమార్ మాట్లాడుతూ మా అన్న 12 వ వార్డులో చేసినటువంటి సేవలు మేము ఎన్నటికీ మరచి పోలేమని, మా వార్డు నందు పులిమామిడి రాజన్న ప్రతి ఒక్క కుటుంబానికి ఏదోఒక రకంగా తమ సహాయాన్ని అందించారని, వార్డునందు రోడ్లు గాని, మంచి నీటి సదుపాయం, మిషన్ భగీరథ ద్వారా నల్లకనెక్షన్ గాని, పింఛన్లు, షాదిముబారక్, కళ్యాణ లక్ష్మి, డ్రైనేజీ వ్యవస్థ, ఇందిరమ్మ ఇండ్లను సాంక్షన్ చేయించారు. ఇన్ని కార్యక్రమాలు అందిందించిన మా అన్న పులిమామిడి రాజన్న సతీమణి ఐన పులిమామిడి మమత యొక్క చేతి గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించగలని వారు ఓటరు మహాషయులను విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమంలో వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యలు లేని వార్డుగా తీర్చిదిద్దుతా

**అభ్యర్థి సత్య లింగ**

తూప్రాన్ ఫిబ్రవరి 7 (జనం సాక్షి): మూడవ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను గెలిపించండి వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి సత్య లింగం తెలిపారు. వార్డుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నారు. తూప్రాన్ లో తన అనుచరులతో వార్డు సభ్యులతో ర్యాలీ నిర్వహించారు ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఓటు వేయాలంటూ ఓటర్లను అభ్యర్థి స్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ హాయంలో తూప్రాన్ ను అభివృద్ధి చేసిందని తనని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. ప్రతి ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అర్జున్ తదితరులు పాల్గొన్నారు.





## 12వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి రహీం పటేల్ జోరుగా ప్రచారం

మక్తల్ , ఫిబ్రవరి 7 (జనంసాక్షి)
మక్తల్ మున్సిపల్ పరిధిలో 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు వార్డు ప్రజలు సంపూర్ణ మద్దతుగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం కౌన్సిలర్ అభ్యర్థి రహీం పటేల్ చేపట్టిన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డు ప్రజలు నీరాజనాలు పలుకుతూ మా ఓటు కాంగ్రెస్ హస్తం గుర్తుకు అంటూ మద్దతు తెలుపుతున్నారు. ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రహీం పటేల్ చేతి గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు. 8వ వార్డును మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో అద్భుతంగా అభివృద్ధి చేసి చూపిస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ



మల్దకల్ ఫిబ్రవరి 7(జనంసాక్షి) పాఠశాల పర్యవేక్షణలో భాగముగా శనివారం మల్దకల్ క్యాంప్లెక్స్ పరిధిలో ఎల్లంబండతండా, మద్దెలబండతండాలను సందర్శించి ఉపాధ్యాయుల బోధనను విద్యార్థుల విద్య ప్రగతిని,విద్యార్థుల నోటు పుస్తకములు పాఠశాలల రికార్డులు పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. మధ్యాహ్న భోజనము తప్పని సరిగా మెనూ ప్రకారమే విద్యార్థుల కు అందించాలని ఎల్పిజి గ్యాస్‌ను ప్రతి పాఠశాలలో ఈ0అటు చేసుకోవాలని,కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని ప్రతి వంట ఏజెన్సీ వారు తల వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రాథమిక పాఠశాల మద్దెలబండలో ఒకటవ తరగతి చదువుకున్న విష్ణు అనే అబ్బాయి ఇంగ్లీష్ పాఠాన్ని చక్కగా తప్పులు లేకుండా సులభముగా చదువుకున్న విషయమును గమనించి ఆ విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు.

## ఆర్థిక సహాయం అందించడంలో ఊరంతా ఏకమైంది

వీపనగండ్ల, ఫిబ్రవరి 7 (జనం సాక్షి) : వీపనగండ్ల మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామానికి చెందిన పసుపుల ఎల్లస్వామి ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. విషయం తెలుసుకున్న గ్రామ యువకులు బాధితుల కుటుంబాన్ని ఆదుకోవడానికి ఆర్థికంగా సహాయం చేద్దామని గ్రామంలో పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలందరూ తమకు తోచిన విధంగా ఆర్థిక సాయం అందిస్తూ 34,500 రూపాయలు బాధిత కుటుంబానికి చెందిన వ్యక్తులకు అందజేశారు. ఆర్థిక సహాయం చేయడం మూరంతా ఏకం అవడంతో యువకులు సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో గ్రామంలో ఎవరికైనా ఆపద వచ్చిందంటే ఇదే స్ఫూర్తితో ముందుకు రావాలని అన్నారు. సర్పంచ్ బత్తుల బాలరాజు మరణించిన వ్యక్తి భార్య లక్ష్మికి ఆర్థిక సహాయం అందజేశారు.



# అధికార దుర్వినియోగానికి కాంగ్రెస్ తెగింపు

**టీఆర్ఎస్ కార్యకర్తలపై వేధింపులు**
**మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి**



సదాశివపేట ఫిబ్రవరి 7(జనం సాక్షి) పురపాలక ఎన్నికల వేళ సదాశివపేట పట్టణంలో అధికార పార్టీ కాంగ్రెస్ రాజకీయ ప్రయోజనాల కోసం పోలీసు యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తోందని బిఆర్ఎస్ నేతలు తీవ్రంగా మండిపడ్డారు. 23వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్త అనిల్‌ను 'బైండోవర్' పేరుతో పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి మాట్లాడుతూ, ఎన్నికల వాతావరణాన్ని విషపూరితం చేస్తూ కాంగ్రెస్ నేతలు బిఆర్ఎస్ కార్యకర్తలపై పార్టీ మారాలని ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. పార్టీ మారని కార్యకర్తలను తప్పుడు కేసులు, బైండోవర్ నోటీసుల పేరుతో పోలీస్ స్టేషన్లకు పిలిపించి అరెస్టులు చేయించడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని విమర్శించారు. అధికారంలో ఉన్నామన్న అహంకారంతో పోలీసు వ్యవస్థను రాజకీయ ఆయుధంగా మార్చడం అత్యంత దుర్మార్గమని ఆయన అన్నారు. "మేము కూడా పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించాం. కానీ ఎప్పుడూ ఇలాంటి అధికార దుర్వినియోగానికి పాల్పడలేదు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలకు చోటు ఉండాలి. కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసే ఈ చర్యలను బిఆర్ఎస్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు" అని బిక్షపతి హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరితో శాంతిభద్రతల పరిస్థితి దెబ్బతింటోందని, ఎన్నికల సమయంలో పోలీసులను రాజకీయ పావులుగా మార్చడం ప్రమాదకర పరిణామాలకు దారితీస్తుందని టీఆర్ఎస్ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఇటువంటి చర్యలకు ముగింపు పలకాలని, లేకపోతే ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సపన దేవ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఇంద్రమోహన్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు తులసి, కలీం పటేల్ ,అర్జున్ గౌడ్,తదితరులు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ స్వీప్ చేయడం పక్కా

**ఏఐసిసి సెక్రటరీ సచిన్ సావంత్**



సంగారెడ్డి టౌన్ ఫిబ్రవరి 07 (జనం సాక్షి) రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ స్వీప్ చేయడం పక్కా ఏఐసిసి సెక్రటరీ సచిన్ సావంత్ అన్నారు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచార సరళి, అమలవుతున్న ఎన్నికల వ్యూహాలు, పార్టీ బలాబలాలపై డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, జగ్గారెడ్డి తో సమావేశమైన ఏఐసిసి సెక్రటరీ సచిన్ సావంత్ శనివారం నిర్మలా జగ్గారెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల ప్రచారం కోసం తెలంగాణ వ్యాప్తంగా పర్యటించాను మొత్తం తెలంగాణ లో కాంగ్రెస్ హవా నడుస్తోందని, అన్ని మున్సిపాలిటీ లు, కార్పొరేషన్ లను కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తోందన్నారు. ఇందులో నాకు ఎలాంటి సందేహం లేదన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో అంతులేని అవినీతితో తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలుజేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ స్వీప్ చేయడం పక్కా అని అన్నారు.

# సిబ్బంది పనితీరుపై అధికారులతో ఆరా

**- విధులు, బాధ్యతలను గుర్తు చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 7 (జనం సాక్షి): కలెక్టరేట్ కార్యాలయంలోని పలు వివిధ శాఖల కార్యాలయా లను కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్ఐసి కార్యాలయం తో పాటు డిఆర్డిఓ, సివిల్ సప్లై, సంక్షేమ శాఖ , కార్యాలయాలను పరిశీలిస్తూ . అధికారులు సిబ్బంది పనితీరును ఆరా తీశారు. కార్యాలయాల్లో సిబ్బంది విధులకు సక్రమంగా హాజరవుతూ ఆ శాఖ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కార్యాలయాల పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట డి.ఆర్.ఓ భుజంగరావు, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, ఏవో యూనస్, సూపరింటెంట్ రవీందర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





## కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దు..

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింత సాయినాథ్**

**19వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి బరాడే రేణుక శివ కు మద్దతుగా ప్రచారం**

సదాశివపేట ఫిబ్రవరి 7(జనం సాక్షి) కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతా సాయినాథ్ అన్నారు. సదాశిపేట మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి బరాడి రేణుక శివకు మద్దతుగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతా సాయినాథ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.వార్డులో పర్యటిస్తూ ప్రజలను కలుస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బరాడి రేణుక శివను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా చింత సాయినాథ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టణాభివృద్ధికి పలు కీలక కార్యక్రమాలు చేపట్టామని, మౌలిక వసతుల కల్పనతో పాటు సంక్షేమ పథకాల అమలులో సదాశివపేట పట్టణానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పించామని తెలిపారు. అనంతరం అభ్యర్థి బరాడి రేణుక శివ మాట్లాడుతూ వార్డు ప్రజల సమస్యలను పరిష్కరించడం తన ప్రధాన లక్ష్యమని, తాను గెలిస్తే త్రాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాలు, సిసి రోడ్లు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బరాడి శివ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లేబర్ కోడులు కార్మికుల మెడకు ఉరి తాళ్ళు..

**ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం**

**పెబ్ పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్**



సదాశివపేట ఫిబ్రవరి 7 (జనం సాక్షి) దేశంలో కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడులు అమలు అయితే కార్మికుల మెడకు ఉరితాడులా మారుతాయని జూవవె పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈరోజు చందాపూర్ గ్రామంలో ఉన్న పెబి పెన్నార్ పరిశ్రమలో కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వి ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేయడం ద్వారా కార్మికులకు పూర్తిస్థాయి బానిసలుగా మార్చేందుకు పెట్టుబడుదాలకు ఊడిగం చేసేందుకు లేబర్ కోర్టులు తెచ్చిందని అన్నారు. కార్మికులకు నష్టం తెచ్చే ఈ లేబర్ కోర్టును తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు దేశంలో ఉన్న గుప్పెడు మంది పెట్టుబడుదాల కోసం కొట్లాను కోట్ల మంది కార్మిక వర్గాన్ని బలి చేయడం సరైనది కాదన్నారు . కార్మిక చట్టాలను నియంతృత్వంగా దౌర్జన్య పూర్తంగా కేంద్ర ప్రభుత్వం తమ తన చేతుల్లోకి తీసుకొని మార్చివేసింది ఇది రాజ్యాంగంలోని ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీసే రాజ్యాంగ వ్యతిరేక చర్య అని అన్నారు. బ్రిటిష్ కాలంలో బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ చట్టం 1926 ప్రకారం యూనియన్ల ఏర్పాటు కార్మిక హక్కుగా పొందారు . కానీ లేబర్ కోడితో కార్మికుల సంఘం పెట్టుకుని హక్కు సంఘటితమైన హక్కు నిరసనలు సమ్మె చేసే హక్కులపై ఉక్కు పాదం మోపారు ఉద్యోగ భద్రత పట్ల యజమానులకు అన్ని బాధ్యతలను తొలగించారు. కార్మిక వర్గం ఫిబ్రవరి 12వ తారీకున జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సమర శంఖం పూరించాలని సమ్మె ద్వారా కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెబ్బు పెన్నార్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నీలం మల్లేశం శ్రీనివాస్ రవికుమార్ మోహన్ చారి నాగరాజు శ్రీరామ్ మూర్తి పాల్గొన్నారు.

---

# అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం




**– మంత్రి అజహారుద్దీన్**

తూప్రాన్ ఫిబ్రవరి 7 (జనం సాక్షి): ఫామ్ హౌస్ లో ఉండి ప్రజల సమస్యలు పట్టించుకోని వ్యక్తి ఏం అభివృద్ధి చేస్తాడని రాష్ట్ర మంత్రి అజహారుద్దీన్ అన్నారు. తెలిపారు తూప్రాన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బస్టాండు వద్ద జరిగిన సమావేశంలో మాట్లాడారు. 12 సంవత్సరాలు గెలిచి ప్రజల సమస్యలు పట్టించుకోని వ్యక్తి కెసిఆర్ అని అభివృద్ధి ఏమి జరిగిందో అర్థం అవుతుందన్నారు. గెలిచిన ఎమ్మెల్యే ప్రజల సమస్యలు పట్టించుకోని వ్యక్తి కెసిఆర్ అన్నారు. అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోని సాధ్యమని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి బండి రమేష్, తుంకుంట నర్సారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .ఒకటవ వార్డు నుండి పర్వీన్ షరీఫ్ కౌన్సిలర్ గా పోటీ చేస్తున్ మామిండ్ల జ్యోతికృష్ణ, పల్లెర్ల జ్యోతి రవీందర్ శ్రీశైలం గౌడ్ ,అన్నపూర్ణ నారాయణ గుప్తా, పెయింటర్ శ్రీనివాస్, బొద్దు నాగభూషణం, చిన్న నాగరాజు, బబ్లు, తదితరులు పాల్గొన్నారు.

---

# స్థానికుడు వర్సెస్ వలస అభ్యర్థి

**53వ డివిజన్ పోరులో గెలిచేది 'మనవాడేనా'**

**మన డివిజన్ - మన నాయకుడు**

**మారనున్న బ్రహ్మానవాడి ముఖ చిత్రం - ఎమ్మెల్యే హామీ**



మహబూబ్ నగర్ టౌన్ ఫిబ్రవరి 07 (జనం సాక్షి):

మహబూబ్ నగర్ కార్పొరేషన్ ఎన్నికల వేళ 53వ డివిజన్ రాజకీయం రసవత్తరంగా మారింది. ఇక్కడ ప్రధాన పార్టీల మధ్య పోటీ నెలకొన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రజల నాడి మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి మద్దూరి రాఘవేందర్ వైపు ఉన్నట్లు స్పష్టమవుతోంది.

ప్రజల ఆగ్రహం – అభివృద్ధిలో వెనుకబాటు

గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న పార్టీ (బిఆర్ఎస్) డివిజన్ అభివృద్ధిని గాలికొదిలేసిందని స్థానికులు మండిపడుతున్నారు. మౌలిక వసతుల కల్పనలో వైఫల్యం, పారిశుధ్య సమస్యలు డివిజన్‌ను కుదిపేస్తున్నాయి. ఈ నేపథ్యంలో, స్థానికంగా ఉంటూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తిని ఎన్నుకోవాలని ఓటర్లు నిర్ణయించుకున్నట్లు కనిపిస్తోంది.

స్థానికత వర్సెస్ వలస నేతలు

మరో ప్రధాన పార్టీ అభ్యర్థి ఎన్నికల సమయంలోనే కనిపిస్తారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీనికి భిన్నంగా, మద్దూరి రాఘవేందర్ స్థానికుడు కావడం, ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన ఉండటం ఆయనకు పెద్ద ప్లస్ పాయింట్‌గా మారింది.

రవీంద్ర నగర్ కాలనీలో మారిన చిత్రం

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే రవీంద్ర నగర్ కాలనీలో పలు అభివృద్ధి పనులు జరగడం గమనార్హం. "రాఘవేందర్‌ను గెలిపించండి.. కాలనీ అభివృద్ధిలో అందరినీ భాగస్వాములను చేద్దాం" అని ఎమ్మెల్యే ఇచ్చిన పిలుపు కాలనీ వాసుల్లో నూతనోత్సాహాన్ని నింపుతోంది. ముఖ్యంగా బ్రహ్మణ వాడిలో చాల పనులు పెండింగ్ లో ఉన్నాయని త్వరలోనే అన్న సమస్యలు పూర్తయని హామి ఇచ్చారు.సమస్యల పరిష్కారం కోసం పోరాడే మద్దూరి రఘుకి తమ మద్దతు అని బాహాటంగానే చెప్తున్నారు.

---



# కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

ఊర్కొండ ఫిబ్రవరి 07, (జనం సాక్షి)

మండలంలోని ఊర్కొండపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్ మాతృమూర్తి మాజీ ఉప సర్పంచ్ బోల్గం బుచ్చమ్మ గత వారంరోజుల క్రితం మరణించగా.. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి మహబూబ్నగర్ బిఆర్ఎస్ అధ్యక్షులు లక్ష్మారెడ్డి శనివారం రోజు గ్రామంలోని వారి స్వగృహానికి చేరుకొని బోల్గం బుచ్చమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుమారులు బోల్గం మల్లేష్ గౌడ్, మహేష్ గౌడ్ ను పరామర్శించి అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,ప్రజా ప్రతినిధులు ,మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు నాగరాజు గౌడ్ ఆర్థిక సహాయం



ఊర్కొండ ఫిబ్రవరి 7, (జనం సాక్షి)

మండలంలోని ఇప్పపహాడ్ గ్రామానికి చెందిన దుబ్బ పరశురాములు, కానుగుల అంజయ్య అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండలనాయకులు రోహిత్ ఇంజనీరింగ్స్ అధినేత కొమ్మగోని నాగరాజు గౌడ్ వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షిన సహాయం ఇరు కుటుంబాలకు 5000 రూపాయలు చొప్పున 10,000 వారి కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బ మైసయ్య ,కొమ్మగోని అంజయ్య గౌడ్. ఉపసర్పంచ్ దుబ్బా భాగ్యరాణి శివయ్య ,కనుగుల బుచ్చయ్య , దుబ్బ బాలస్వామి, దుబ్బ నాగస్వామి, దుబ్బ రమేష్ . పగడాల పరశురాములు.కోమగోని శ్రీశైలం గౌడ్, నెల్లికుదురు రవితేజ, దుబ్బ మహేష్. రవి ప్రశాంత్ రెడ్డి, కానుగుల బాలరాజ్, దుబ్బ రాజు ,పర్వతాలు, నూనె మల్లేష్, కొమ్మ గొని శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను సన్మానించిన నాయకులు

రాయికోడు, ఫిబ్రవరి 7,(జనం సాక్షి) సంగారెడ్డి జిల్లా సెకండ్ సెషన్ కోర్టు పబ్లిక్ ప్రాసికూటర్‌గా ఎన్నికైన వైద్యనాథ్ పాటిల్ ను శనివారం మండల కాంగ్రెస్ నాయకులు రాయికోడు చౌరస్తాలో శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. జిల్లా కోర్టులో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి విట్టల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జ్ఞానేశ్వర్, రవికుమార్, స్వామిదాస్ తదితరులు ఉన్నారు.



# న్యాల్ కల్‌కు 30 పడకల ఆసుపత్రి

**పోలీస్ స్టేషన్ ఏర్పాటు కోసం సీఎం దృష్టికి**
**న్యాల్ కల్ లో త్వరలో 108 వాహన సౌకర్యం**
**జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్**

న్యాల్ కల్, ఫిబ్రవరి 06, (జనం సాక్షి) : న్యాల్ కల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పదోన్నతి కల్పిస్తూ, ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు త్వరలోనే న్యాల్ కల్ లో 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయనున్నట్లు, సీఎం దృష్టికి తీసుకువెళ్లి న్యాల్ కల్ లో ప్రత్యేకంగా పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు చర్చించనున్నట్లు, అతి త్వరలోనే స్థానిక ఆరోగ్య కేంద్రంలో 108 వాహనాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారికి జహీరాబాద్ ఎంపీ ఆదేశించారు. న్యాల్ కల్ లోని ఆర్టీసీ బస్టాండ్ పునర్నిర్మాణానికి ఈ పాటికే రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ తో చర్చించినట్లు, అతి త్వరలోనే నిధులు మంజూరు అవ్వనున్నట్లు ఎంపీ స్పష్టం చేశారు. శుక్రవారం న్యాల్ కల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీఐఈ ఇండియా సంస్థ పూనే, సిఎస్ఆర్ నిధులు రూ:16 లక్షలతో చేపట్టిన పలు పనులను ప్రారంభించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంతరావు, మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, సంస్థ ప్రతినిధులతో కలిసి స్వచ్ఛంద సంస్థల నిధులతో నిర్మించిన సమావేశ మందిరం, మరుగుదొడ్లు, కుళాయిలు, ఏర్పాటు చేసిన తదితర పనులను ప్రారంభించారు. మారుమూల గ్రామాల్లో సామాన్య ప్రజానీకానికి విద్య, వైద్యం సమకూరాలనే లక్ష్యంతో సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఎంపీ, మాజీ మంత్రి ప్రసంశించారు. మరో 5-6 సంవత్సరాల్లో జహీరాబాద్ ప్రాంతం పారిశ్రామిక అభివృద్ధితో దూసుకుపోనుందని, ఈ పాటికే జాతీయ రహదారుల విస్తరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కనున్నాయని స్పష్టం చేశారు. అనంతరం ఆసుపత్రిలో గర్భిణీలకు మెరుగైన సేవలందించిన ఏఎన్ఎం లకు సత్కరించి అభినందించారు. 108 వాహనం, 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని గ్రామానికి చెందిన పలువురు యువకులు ఎంపీ, జిల్లా వైద్యాధికారికి ప్రతి పత్రాన్ని అందజేశారు. మండల కేంద్రమైన న్యాల్ కల్ లో ప్రత్యేకంగా పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేయాలని స్థానిక బారాస నాయకుడు ప్రవీణ్ కుమార్ ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో జహీరాబాద్ డివిజన్ డిప్యూటీ వైద్యాధికారి లక్ష్మీ శైలజ, స్థానిక వైద్యాధికారి డాక్టర్ జైన్ అమృత్ రాజ్, అధికార పార్టీ శ్రేణులు శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సిద్ధి లింగయ్య స్వామి, బీఆర్ఎస్ నాయకుడు ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## తపాలాశాఖ బీమా చెక్కు అందజేత



వెల్దుర్తి ఫిబ్రవరి 7 (జనం సాక్షి)
ప్రమాద బీమా కుటుంబానికి ధీమా అని తపాలాశాఖ మెదక్ నార్త్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ కులకర్ణి సందీప్ తెలిపారు. శనివారంలో తపాల శాఖ ఆధ్వర్యంలో భీమా పాలసీలపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. తపాలాశాఖలో ప్రమాద బీమా పాలసీ తీసుకోని ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన స్థానికుడు పంపరి సత్యనారాయణ మృతిచెందగా మంజూరైన పదిహేను లక్షల ప్రమాద బీమా పాలసీచెక్కును భార్య కళావతికి సర్పంచ్ ఆదర్శ్ శాఖ అధికారులు అందజేశారు. ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ తపాలా శాఖ ద్వారా సేవలందిస్తున్న అనేక బీమా పథకాలపై ప్రజలకు వివరించారు. తపాలాశాఖలో ప్రమాద బీమారోజుకి రూ. 2 చెల్లించడం ద్వారా 15 లక్షల ఆక్సిడెంటల్ పాలసీ పొందవచ్చని, ఇన్సూరెన్స్ చేసుకోవడం ద్వారా ధీమాగా, ప్రశాంతంగా ఉండవచ్చని తెలిపారు. తపాలాశాఖ ద్వారా అందిస్తున్న బీమా పాలసీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. మెదక్ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ హర్షవర్ధన్, మెయిల్ ఓవర్సీర్ వినయ్ వెల్దుర్తి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మజర్, ఉప సర్పంచ్ శ్రావణ్ మండలంలోని ఆయాగ్రామాల పోస్ట్ మాస్టర్లు ప్రజలు పాల్గొన్నారు.

## రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్**

మహబూబ్‌నగర్,టౌన్ ఫిబ్రవరి 7(జనం సాక్షి ) : మునిసిపల్ ఎన్నికల్లో జోనల్ అధికారులు గా నియమితులైన ఉద్యోగులకు శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా సాగేందుకు జోనల్ అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని, సిబ్బందికి కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించాలని కోరారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమం లో డిఈవో ప్రవీణ్ కుమార్, సీఎంవో సుధాకర్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు బాలు యాదవ్, నాగరాజు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ చేసిన ప్రగతి పురోగతి చరిత్రలో లిఖితం

**పెబ్బేరు సంత కు కట్టుబడి ఉన్నాం : ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి**





పెబ్బేరు ఫిబ్రవరి 7 (జనం సాక్షి)
పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి తో కలిసి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి పాల్గొని ప్రజలతో మాట్లాడారు.
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం పెబ్బేర్ మండల కేంద్రంలోని మున్సిపల్ 8,9,10,11,12 వార్డుల్లో ప్రచారంలో పాల్గొని విస్తృతంగా పర్యటించారు.
మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో అన్ని వార్డులను గెలిపించుకొని మున్సిపాలిటీ చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవాలని, రాష్ట్రంలోనే వనపర్తి ,పెబ్బేర్ మున్సిపాలిటీలు ఆదర్శవంతంగా నిలుస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు తో పాటు అక్కి శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి, పెబ్బేరు పట్టణ మాజీ అధ్యక్షులు వెంకట్రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీలత, రంజిత్ కుమార్, దయాకర్ రెడ్డి, గంధం రాజశేఖర్, సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్, రామచంద్ర రెడ్డి, సాయిచరణ్ రెడ్డి, మణిగిల్ల తిరుపతిరెడ్డి, యుగేందర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, యాపర్ల రాంరెడ్డి, గుమ్మడం వెంకటరామిరెడ్డి, శ్రీహరి రాజు, రాజశేఖర్ రెడ్డి, నేష నరసింహ, రాము యాదవ్ పట్టణ మాజీ కౌన్సిలర్, మహిళలు,యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 21వ డివిజన్‌లో గుండ సంతోష్ విస్తృత ప్రచారం

**ఇంటింటి పర్యటనలతో ప్రజా సమస్యలపై అవగాహన - కమలం గుర్తుకు మద్దతు కోరిన అభ్యర్థి**

మహబూబ్‌నగర్,టౌన్ ఫిబ్రవరి 7(జనం సాక్షి) : మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్‌నగర్ 21వ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థిగా గుండ సంతోష్ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. డివిజన్ పరిధిలోని కాలనీలు, గల్లీలు, వీధులు విస్తృతంగా పర్యటిస్తూ ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకుంటున్నారు.
ప్రచారంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల లోపాలను పరిశీలించారు.
కార్పొరేటర్‌గా ఎన్నికైతే వీటిని ప్రాధాన్యంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.
ఈ సందర్భంగా గుండ సంతోష్ మాట్లాడుతూ బీజేపీతోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పట్టణాభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయని, అదే దిశగా 21వ డివిజన్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకత్వాన్ని అందిస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు.
ఇంటింటి ప్రచారంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు. కమలం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని గుండ సంతోష్ ఓటర్లను విజ్ఞప్తి చేశారు. 21వ డివిజన్‌లో బీజేపీకి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందని శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.



# స్టాఫ్ నర్స్‌ల సేవలకు గుర్తింపు

## సామర్థ్యానికి మించి ఒకే రోజు 4 గురికి పైగా సాధారణ ప్రసవాలు

## సన్మానించిన ఎంపీ, జిల్లా వైద్యాధికారి, మాజీ మంత్రి





న్యాల్ కల్, ఫిబ్రవరి 07, (జనం సాక్షి) : న్యాల్ కల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ లుగా విధులు నిర్వహిస్తున్న మంజుల, సబిత, లక్ష్మీల సేవలను గుర్తించి పలువురు ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించి అభినందించారు. గత కొన్ని సంవత్సరాలుగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న స్టాప్ నర్స్ లు మంజుల, సభిత, లక్ష్మీలు సామర్థ్యానికి మించి సుఖ, సాధారణ ప్రసవాలు చేపట్టి జిల్లా, తాలూకా వైద్యాధికారులతో పలుమార్లు ప్రశంసలు పొందారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన ఓ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంతరావు, మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, తదితరులు స్టాఫ్ నర్స్ లకు సన్మానించి అభినందించారు. మారుమూల ప్రాంతాల్లో మెరుగైన సేవలు అందించి ప్రత్యేకంగా గుర్తింపు పొందడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సాధారణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతినెల10 ప్రసవాలు చేయాల్సింది ఉండగా.. ఐతే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతినెల10-15 పైగా సాధారణ ప్రసవాలు చేపట్టారు. ఒకానొక సందర్భంలో ఒక్కో రోజు 2,3,4,5 సైతం సాధారణ ప్రసవాలు చేసి ప్రత్యేకంగా నిలిచారు. కనీసం స్థానిక ఆసుపత్రిలో 108 వాహనం అందుబాటులో లేకున్నా.. స్టాఫ్ నర్సులు ప్రత్యేక చొరవ చూపి సాధారణ ప్రసవాలు చేసి ప్రత్యేకంగా నిలిచారు. సేవలను గుర్తిస్తూ పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ జైన్ అమృత్ రాజ్, డాక్టర్ వైశాలి, పార్టీ శ్రేణులు శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సిద్ధి లింగయ్య స్వామి, ప్రవీణ్ కుమార్, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మాటలు నీటి మూటలు

మాజీ డిప్యూటీ స్పీకర్ యం . పద్మాదేవేందర్ రెడ్డి



మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 7 (జనం సాక్షి ): కాంగ్రెస్కు ఓటేసి మరోసారి మోసపోవద్దని మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. మెదక్ పట్టణంలోని 24,31,26,27,28,15,30 వార్డుల్లో శనివారం బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు అంకం. చంద్రకళ, (ఆర్కే) రామగిరి.శ్రీనివాస్,మ్యాదరి దీపక్ కుమార్,అస్తరిగళ్ల పల్లె రాణి బాలరాజ్,బండి పూజ నరేష్ , ఆరేళ్ళ. గాయత్రి మల్లికార్జున్ గౌడ్, నింగమైల. కిరణ్ తరుపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కెసిఆర్ సహకారంతో మెదక్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. పట్టణ ప్రజల చిరకాల కోరిక అయిన మెదక్ జిల్లా కేంద్రం ఏర్పాటు చేసి ప్రజల కల నెరవేసినట్టు చెప్పారు. కలెక్టరేట్,జిల్లా ఎస్పీ కార్యాలయం, రోడ్ల విస్తరణ తోపాటు ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు.గత ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు చెప్పారు. మిషన్ భగీరథ పథకం త్రాగు నీటి ఎద్దడి పరిష్కారం, పంటల సాగుకు నిరంతరంగా 24 గంటల విద్యుత్ సరఫరా, రైతు బీమా, రైతు బంధు పథకాలను అమలు చేసినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ హామీలు నీటి మూటలు అయ్యాయని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు.ఆసరా పెన్షన్లు , రైతులకు సంపూర్ణ రుణమాఫీ, కల్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తామన్న హామీలు నెరవేర్చడం లేదని ఆరోపించారు. మెదక్ పట్టణంలో అభివృద్ధి పడక వేసిందని,మెదక్లో ఎక్కడ చూసినా తాను చేసిన అభివృద్ధి పనులు దర్శనమిస్తున్నాయని అన్నారు. రెండేళ్లుగా ఒక అభివృద్ధి పని జరగలేదని చెప్పారు. ఇది మల్కాజిగిరి కాదని,ఇక్కడ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే చూస్తూ కోరుకునేది లేదన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించి,అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. దొంగ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను ప్రజలు మరోసారి నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ నాయకులు ఓటు కోసం వస్తే హామీల అమలుపై నిలదీయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని,మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కార్పొరేట్ విద్య అందుతుంది

ప్రిన్సిపాల్ తుకారం



అల్లాదుర్గం ఫిబ్రవరి 7 (జనంసాక్షి) కార్పొరేట్ కళాశాలకు దీటుగా అల్లాదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని కళాశాల ప్రిన్సిపాల్ తుకారం అన్నారు. జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు శనివారం ప్రత్యేక గుర్తింపు కార్డులను ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందించారు.

సందర్భంగా మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, ప్రత్యేక యూనిఫాం సైతం అందించామని పేర్కొన్నారు. పేద విద్యార్థుల కోసం కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశామని, ప్రత్యేక ల్యాబ్ మెటీరియల్స్ తో ప్రాక్టికల్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆన్లైన్, ఆఫ్లైన్లో విద్యార్థులకు చూపిస్తూ చదువు నేర్పించడం జరుగుతుందని, రాబోయే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు దిశగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షల ఒత్తిడి లేకుండా యోగ, ధ్యానం లను విద్యార్థుల తో చేయించడం జరుగుతుందన్నారు. ప్రత్యేక ఐడి కార్డులను త్రిబుల్ ఐటీ నుండి వచ్చిన కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ దత్తుచే డిజైన్ చేయించడం జరిగిందని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని రాబోయే వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్యామ్ రావు, రవీందర్, నర్సింహారెడ్డి, శివకుమార్, స్రవంతి ,శంకర్, ప్రవీణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలోనే పల్లెలు... పట్టణాలు అభివృద్ధి

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 7 ( జనం సాక్షి): ఇందిరమ్మ రాజ్యంలోనే పల్లెలు, పట్టణాలు బాగుచేయాలనే లక్ష్యం తో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు అన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని 5,7,10,27 వార్డుల్లో మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలు మర్చిపోలేదన్నారు. మెదక్ పట్టణం అభివృద్ధి చెందాలంటే అధికార కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్న విషయాన్ని ప్రజలు గుర్తించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొని మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పులిమామిడి మమత ప్రచారం





సదాశివపేట, జనవరి 7 (జనం సాక్షి)

మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పులిమామిడి మమతా రాజు గెలిపే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం 12వ వార్డులో గడపగడపకు తిరిగి తనను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా 12వ వార్డు అభ్యర్థి పులిమామిడి మమత మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని వార్డు ప్రజలకు అందేలా కృషి చేస్తానన్నారు. పులిమామిడి రాజు మాట్లాడుతూ... ఇంతకుముందు 12వ వార్డులో తాను చేసిన అభివృద్ధి పనులను చూసి మమతకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మీ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో 12 వ వార్డు ఇంచార్జ్ వడ్ల బింబాధర్ చారీ, వార్డు ప్రజలు, పిఎంఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, ఖర్చర్ల హరీష్, అఖిల్, గుణాకర్, సుభాష్, మాణిక్యం, పరమదాసు, జగన్నాథం, నరేష్, వినయ్, వెంకటేశం, మనోజ్, అంజనేయులు గౌడ్, శ్రీనివాస్, మాలె శ్రీను, చీలం సురేష్, మహిళలు మాధవి, శశికళ, రాణి, పద్మ పాల్గొన్నారు.



## మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**రాంపూర్ సర్పంచ్ నెల్లి రాజు**

మెదక్, ఫిబ్రవరి 7 (జనం సాక్షి):
మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాంపూర్ సర్పంచ్ నెల్లి రాజు అన్నారు. కొల్చారం మండలం రాంపూర్ లో శనివారం ఐకెపి మహిళా శక్తి భవన్ నిర్మాణంలో సర్పంచ్ నెల్లి రాజు, ఉపసర్పంచ్ శ్రీశైలం కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ సంఘం అధ్యక్షురాలు కోశాధికారి ప్రధాన కార్యదర్శి వివోఏ సీసీ వెంకటేశం, సిసి యాదగిరి పాల్గొన్నారు.

## సముద్రాల ను మండలంగా చేయాలి

-గ్రామ సభలో తీర్మానం చేసిన పాలకవర్గ సభ్యులు
-అఖిలపక్ష నాయకులు, గ్రామ ప్రజలు
- మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలవనున్న ప్రజలు




కోహెడ ఫిబ్రవరి 07: ( జనంసాక్షి ):- మండలంలోని సముద్రాల గ్రామాన్ని నూతన జిల్లాలు, మండలాల పునర్విభజనలో భాగంగా మా సముద్రాల గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు, సర్పంచ్ అట్ల శ్రీనివాస్ అధ్యక్షతన, ఉప సర్పంచ్ చింతకింది సింగరయ్య పాలకవర్గం సభ్యుల ఆధ్వర్యంలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఉప్పరపల్లి శ్రీనివాస్, దానవేణి లత, పూల పద్మ, పిల్లి సతీష్, గట్టు శ్రీనివాస్, వేముల విజయ, బైరి మానస, పిల్లి రజిని, కాని శెట్టి వీరన్న, శివరాత్రి ఎల్లం, వేల్పుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పున్నం సత్తయ్య,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చాడ శ్రీనివాస్ రెడ్డి, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు దానవేణి రమేష్, సిపిఐ గ్రామ శాఖ అధ్యక్షులు మగుటం సురేష్, అఖిలపక్ష నాయకులు సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ కొల్ల రాంరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ చింతకింది శంకర్, బిసి సంఘం మండల అధ్యక్షులు గోపగోని సుభాష్ గౌడ్, యూత్ అధ్యక్షులు, గుండ ప్రవీణ్,ఉప్పుల రమేష్, ఖదీర్, సాయి కృష్ణ, వంగరగాల్ రెడ్డి, వంగర ముకుంద రెడ్డి, వేముల రమేష్, జంగం యాదయ్య, పరకాల శ్రీనివాస్, పిల్లి మహేందర్, ఇసంపల్లి తిరుపతి,చేర్యాల తిరుపతి, పోలోజు కృష్ణమాచారి, గ్రామ ప్రజలు అలోజురమేష్, శనిగరం పరశురాములు, కనగండ్ల కుమార్, వేల్పుల వెంకటయ్య, వేముల చంద్రం, గుంటి బాలయ్య, సంగెం శ్రీధర్, అట్ల ప్రభాకర్, బాబర్, అట్ల మహేష్, సంపత్ రెడ్డి, పున్నము యాదయ్య, గ్రామంలో ఉన్నటువంటి వివిధ కుల సంఘాల పెద్దమనుషులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వంట ఏజెన్సీ మహిళలకు ఆరోగ్య పరీక్షలు

మల్దకల్ ఫిబ్రవరి 7 (జనంసాక్షి)
మండలంలోని ప్రభుత్వపాఠశాలలో, హాస్టల్స్,కేజీబీవీలలో వంట చేసే వారికీ హెల్పర్స్ కి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి డా. స్వరూపారాణి ఆధ్వర్యంలో శనివారం ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు.కావాల్సిన మందులు ఉచితంగా ఇవ్వడం జరిగినది.అవసరమైన వారికి టీడీహబ్ ద్వారా రక్త పరీక్షలు చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత,వంట చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు.



## ఓపెన్ జిమ్ ఏర్పాటుకు కృషి చేస్తా

**- 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మిర్యాల ప్రభావతి శ్రీనివాస్ రెడ్డి**

కల్వకుర్తి జనంసాక్షి: మన ఓటే మన వాడు అభివృద్ధికి బాటా అని 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మిరియాల ప్రభావతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కార్యకర్తలతో కలిసి ముమ్మరంగా గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలుస్తూ మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను వారు కోరారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతానని అదేవిధంగా బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో మున్సిపాలిటీలు ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదని మన ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని పేర్కొంటూ ప్రచారాన్ని ఓరెత్తించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఓటర్లకు వివరించారు. గెలిచిన వెంటనే కాలనీలో మినీ పార్క్ ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పుస్తకాల రాహుల్, కృష్ణారెడ్డి, వీరేష్, నరేష్, సురేష్, రాజేష్ పైలెట్, సాయి దరహాస్,కుమార్, ప్రవీణ్ కుమార్ చారి, రమేష్, ప్రశాంత్, భరత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.



### పురపాలక ఎన్నికలలో...

# మాంసం, మద్యంతో దావత్

**- ఓటు పక్కదారి పట్టకుండా ముందస్తు చర్యలు - కాలనీలో నేతల హామీల వర్షం డబ్బు, మద్యంతో ఓటర్లకు ఎర**

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 7 (జనం సాక్షి):
పురపాలక సంఘం ఎన్నికల రాజకీయం వేడెక్కుతోంది. పురపాలక సంఘం ఎన్నికలు షెడ్యూల్ విడుదల అయినప్పటి నుంచి ఆశావహులు ప్రచారాలు ప్రారంభించారు. నామినేషన్ వేసిన అభ్యర్థులు, పార్టీ ఆశావహులు వార్డులలో ఉన్న యువకులకు దావత్లు ఇస్తున్నారు. ముందు మందు పార్టీలు, తర్వాత ఓటుకు నగదు ఇస్తామని ఒప్పందాలు చేసుకుంటున్నారు. పురపాలక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు యువకులకు మాంసం, మద్యంతో గాలం వేస్తు యువతను మచ్చిక చేసుకుంటున్నారు. కొంతమంది నాయకులు వైన్స్ దుకాణాల యాజమానులతో మాట్లాడి తమ వార్డు ఓటర్లు అభ్యర్థుల పేర్లు చెప్తే వారికి మద్యం ఇవ్వాలని ఒప్పందాలు చేసుకుంటున్నారు.



- పెద్దలకు హామీల వర్షం....

పురపాలక ఎన్నికలలో ఆయా వార్డులలోని ఓటర్లు చెప్పే ప్రతి పని చేస్తామని పోటీ చేసే అభ్యర్థులు కాలనీ పెద్దలకు హామీలు ఇస్తున్నారు. తాము గెలిచిన పెత్తనం అంత మీదనేనని మీరు ఎలా చెబితే అలా నడుచుకుంటానని జోరుగా మంతనాలు సాగిస్తున్నారు. పురకపాలక సంఘం పరిధిలోని అన్ని వార్డుల్లో అభ్యర్థులు హామీలు ఇస్తూ ఓటర్లను మచ్చిక చేసుకునే పనిలో అభ్యర్థులు బిజీగా ఉన్నారు. ఎన్నికల బరిలో దిగిన వ్యక్తులు ఓటుకు నోటు ఇవ్వనున్నట్లు సమాచారం.

## ప్రతి పోలీసు విధులలో క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరి

### జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 7 (జనం సాక్షి ):
ప్రతి పోలీసు విధులలో క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరిగా జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన పరేడ్ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేంద్ర హాజరై గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంలో సిబ్బందికి క్రమశిక్షణ, సమయపాలన, శారీరక దృఢత్వం మరియు ఆరోగ్యం పరిరక్షణపై సూచనలు చేశారు.ప్రతి పోలీసు ప్రతిరోజూ వ్యాయామం చేయాలని, విధులలో నిర్లక్ష్యం చేయవద్దని, శారీరక దృఢత్వం మాత్రమే కాకుండా, మానసిక ధైర్యం మరియు చట్టపరమైన అవగాహన కూడా అవసరం అని వెల్లడించారు. చట్టం ప్రతి ఒక్కరికి సమానంగా అమలులో ఉండేలా చూడాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్న వారికి ఎలాంటి మినహాయింపులు ఉండవని హెచ్చరించారు. విధులను నిర్వర్తించే సమయంలో చెడు అలవాట్లను దూరంగా ఉంచుకోవాలని, సమర్థవంతంగా సేవలందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ డియస్పి ప్రసన్న కుమార్, మెదక్ రూరల్ సీఐ జర్జ్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి, ఆర్ఐలు శైలందర్,రామకృష్ణ, ఎసై లు సిబ్బంది పాల్గొన్నారు.



## పరమశివా.. పాహిమాం

**గుండాల శివాలయ బ్రహ్మోత్సవాలు**

వెల్దండ ఫిబ్రవరి 07 (జనంసాక్షి ) :
దక్షిణ కాశిగా పేరొందిన వెల్దండ మండలం గుండాల లోని శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని ఈనెల 14 నుంచి మార్చి 1వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించబడతాయని ఆలయ చైర్మన్ ఎం. సందీప్ రెడ్డి, సీఈవో కే ప్రసాద్ తెలిపారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలు, మామిడి తోరణాలు, చలువ పందిళ్లు వివిధ రంగులు వేసి సిద్ధం చేస్తున్నారు. భక్తులకు అసౌకర్యాలు కలగకుండా దేవాదాయ శాఖ అధికారులు, కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేపట్టారు. అదేవిధంగా కల్వకుర్తి ఆర్టీసీ డిపో అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. మండల కేంద్రానికి నాలుగు కిలోమీటర్ల దూరంగా కొలువుదీరిన శివాలయాన్ని దక్షిణ కాశీగా భక్తులు భావిస్తారు. ఏదైనా 14న యాగశాల ప్రవేశం తో ఉత్సవాలు ప్రారంభమై.. 15న మహాశివరాత్రి పురస్కరించుకొని రాత్రి 10 గంటలకు అంబా రామలింగేశ్వర స్వామి కళ్యాణ వైభోగం జరుగుతుందన్నారు. ఈనెల 15న రుద్రహవనం, 18న మహ పూర్ణాహుతి, 19న పుష్ప రథోత్సవం (చిన్నతేరు), 21న పెద్ద రథోత్సవం (పెద్దతేరు) 22న బసభ వాహన సేవ, 23న హంస వాహనం తెప్పోత్సవం, ఒకటి నుండి 12 వరకు నిత్యసేవ ఉత్సవ పూజలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.



# 22వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా

### బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి నెల్లికొండ సుమతి





నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 7(జనంసాక్షి): నాగర్ కర్నూల్ మునిసిపల్ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపిస్తే ఆదర్శ వార్డుగా నిలుపుతానని 22 వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి నెల్లికొండ సుమతి అన్నారు.మునిసిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ వస్తేనే నాగర్ కర్నూల్ అభివృద్ధి సాధ్యమని అన్నారు.నాగర్ కర్నూల్ పట్టణంలోని 22 వ వార్డులో శనివారం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సతీమణి మర్రి జమున,బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు నాగం శశిధర్ రెడ్డి లతో కలిసి విస్తృతం గా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. నన్ను గెలిపిస్తే అంకితభావంతో అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు.22 వ వార్డును అభివృద్ధి చేసి చూపిస్తానని ఆమె హామీ ఇచ్చారు.ఓటర్లు తమ అమూల్య మైన ఓటును కారు గుర్తుపై వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నెల్లికొండ సుమతి 22 వ వార్డు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.తల్లి గెలుపుకై తనయుడు..

నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో 22వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో నిలిచిన నెల్లికొండ సుమతి తనయుడు నెల్లికొండ చందు తన తల్లి గెలుపుకై ఆ వార్డులో ఓటర్లను ప్రసన్నం చేసు కుంటున్నారు.చందుకు యువతలో మంచి పేరు ఉంది.గత పది సంవత్స రాలుగా యువకునిగా సమాజా సేవలో ముందుండి పనిచేస్తున్నాడు. రక్తదాన శిబిరాలు, యువజన క్రీడలు వంటి కార్యక్రమాలతో పాటు తన వార్డులో ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల్లో ఎలాంటి అవసరమున్నా అందరికీ అందుబాటులో ఉంటూ అందరి వాడుగా పేరొందాడు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటున్న మా కుటుంబాన్ని 22వ వార్డు ప్రజలు ఆశీర్వదించి కారు గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో మా అమ్మను గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేస్తున్నారు.



## కాంగ్రెస్ పార్టీతోనే కల్వకుర్తి అభివృద్ధి సాధ్యం

### కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భానావత్ శంకర్ నాయక్

వెల్దండ ఫిబ్రవరి 07 (జనంసాక్షి): కల్వకుర్తి ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూలు జిల్లా కార్యదర్శి బాణావత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 14వ వార్డు అభ్యర్థి హైమావతి శ్రీనివాసులును చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గడపగడప ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ పదేళ్లు అధికారంలో ఉండి కల్వకుర్తికి చేసిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ , మన ప్రాంత వాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రెండేళ్ల పాలనలో అనేక సంక్షేమ పథకాలు, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, రైతు రుణమాఫీ, ఫ్రీ బస్ , రాజీవ్ యువ వికాసం అనేక సంక్షేమ పథకాలతో ముందుకు సాగుతుందన్నారు. 14వ వార్డు అభ్యర్థి హైమావతి శ్రీనివాసులు మాట్లాడుతూ.. కాలనీ ప్రజలే నా బలం, బలగమని, ఆదరించి ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మణ్ నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 10 వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణతతో మెరుగైన ఫలితాలు

### సాధించేందుకు ప్రణాళికతో ముందుకు సాగాలి : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 7(జనం సాక్షి) : జిల్లాలోని అన్ని మండలాల విద్యాధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని పాఠశాలల్లో చదువుతున్న ప్రతి పదవ తరగతి విద్యార్థి తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాలన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో వంద శాతం ఫలితాలు సాధించడమే లక్ష్యంగా పని చేయాలని స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సంబంధిత సబ్జెక్ట్ ఉపాధ్యాయులు పాఠశాల వారీగా, సబ్జెక్ట్ వారీగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.

ఎస్ఎస్‌సీ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఈ నెల రోజుల పాటు ఏ విధమైన ప్రణాళికతో ముందుకు సాగుతారో వివరాలతో నివేదిక సిద్ధం చేయాలని, దానికి అనుగుణంగా చర్యలు అమలు చేయాలని సూచించారు. పదవ తరగతి పాస్ కాకపోతే విద్యార్థుల భవిష్యత్‌లో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముందని, అందువల్ల ప్రతి పాఠశాలలోని ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు బాధ్యతగా కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మాత్రమే కాకుండా, వాటిని మించేటట్లు ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, తరచూ పాఠశాలకు రాని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపేలా ప్రోత్సహించాలని సూచించారు. ముఖ్యంగా గణితం, భౌతిక శాస్త్రం, సైన్స్ వంటి సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. ఎఫ్ఏ-1 పరీక్షల్లో తక్కువ ఉత్తీర్ణత శాతం ఉన్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ప్రశ్నిస్తూ, విద్యార్థులు ఎందుకు ఫెయిల్ అవుతున్నారనే విషయంపై చర్చించారు. విద్యార్థులు రెగ్యులర్‌గా తరగతులకు హాజరు కావడం లేదని అధికారులు చెప్పగా, దీనిపై స్పందించిన కలెక్టర్ పిల్లలు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి నెల రోజుల పాటు వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, దూర ప్రాంతాల నుంచి వచ్చే పదవ తరగతి విద్యార్థులకు అవసరమైతే నెల రోజుల పాటు హాస్టల్ వసతి కల్పించాలని సూచించారు. విద్యార్థులకు ఏ సబ్జెక్టులు కఠినంగా ఉన్నాయో గుర్తించి, సరైన ప్రణాళికతో ముందుకు సాగితే తప్పకుండా 100 శాతం ఉత్తీర్ణత సాధించవచ్చని అన్నారు. కేజీబీవీ పాఠశాలలు ఎట్టి పరిస్థితుల్లోనూ 100 శాతం ఫలితాలు సాధించాలని స్పష్టం చేశారు.

విద్యార్థులు రెగ్యులర్‌గా పాఠశాలకు వచ్చేలా గ్రామ పంచాయతీ సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు, స్వయం సహాయక సంఘాలతో సమన్వయం చేసుకొని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని చెప్పారు. వెనుకబడిన విద్యార్థులకు తగినంత ప్రాక్టీస్ మెటీరియల్ అందించి, మోడల్ పేపర్లతో సాధన చేయించాలని సూచించారు.

ఈ సందర్భంగా మండల విద్యాధికారులు ప్రతి పాఠశాలను సందర్శించి విద్యార్థుల పురోగతిని పర్యవేక్షించాలని, అలాగే ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తులు 100 శాతం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల కుల, ఆదాయ ధ్రువపత్రాల కోసం తహశీల్దార్లతో సమన్వయం చేసుకొని ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, సీఎంఓ సుధాకర్ రెడ్డి, ప్లానింగ్ కోఆర్డినేటర్ ప్రశాంత్, జిసిడివో అశ్రాఖాద్రి, అన్ని మండలాల విద్యాధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల భద్రత పరిశీలన

### బ్యాలెట్ పత్రాల భద్రతలో ఏ మాత్రం లోపం ఉండకూడదు

### జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్



మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 7(జనం సాక్షి) : మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్, భూత్పూర్ మునిసిపాలిటీ మరియు దేవరకద్ర మునిసిపాలిటీల ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో, ఎన్నికల అనంతరం బ్యాలెట్ పత్రాల నిల్వ మరియు ఓట్ల లెక్కింపు నిర్వహించేందుకు పాలమూరు యూనివర్సిటీలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమ్‌లు మరియు కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డి.జానకి, శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అక్కడి భద్రతా ఏర్పాట్లు, బారికెటింగ్, ప్రవేశ నిష్క్రమణ మార్గాలు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ ఇచ్చిన ముఖ్య సూచనలు స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత తప్పనిసరిగా అమలు చేయాలని స్ట్రాంగ్ రూమ్ కౌంటింగ్ హాల్స్ పరిసరాల్లో సీసీ కెమెరాల ద్వారా 24 గంటల నిఘా ఏర్పాటు చేయాలని, అనధికార వ్యక్తులకు అవకాశం లేకుండా కఠినమైన ప్రవేశ నియంత్రణ వ్యవస్థ అమలు చేయాలని. కౌంటింగ్ కేంద్రాల్లో అభ్యర్థులు, ఏజెంట్లు, అధికారులు వేర్వేరు మార్గాల ద్వారా ప్రవేశించేలా స్పష్టమైన మార్గదర్శకాలు ఏర్పాటు చేయాలన్నారు. జనసంచారం అధికంగా ఉండకుండా పార్కింగ్ ప్రాంతాలను ముందే కేటాయించి ట్రాఫిక్ సజావుగా నడిచేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు వెంటనే స్పందించేందుకు క్విక్ రెస్పాన్స్ టీమ్స్ అందుబాటులో ఉంచాలని. కౌంటింగ్ పూర్తయ్యే వరకు స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నిరంతర పోలీస్ పహారా కొనసాగించాలన్నారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం పూర్తి పారదర్శకతతో, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు ప్రశాంతంగా పూర్తి కావడం పోలీస్ శాఖ యొక్క ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ డి.ఎస్.పి గిరిబాబు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గాంధీ నాయక్, సిసిస్ ఇన్స్పెక్టర్ మోతీ రామ్, రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.